సంపుటి :02 సంచిక :144 పేజీలు :04 వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com Voice of the people

“అక్షర దర్బార్”
... ఇప్పుడు ప్రతి క్లిక్ వెనక ఓ సత్యం ఉంది.
స్కాన్ చేయండి!

## కేజీబీవీని సందర్శించిన అదనపు కలెక్టర్

2



శనివారం 26, జూలై 2025



# ఇంటి స్థలం లేని పేదలకు డబుల్ బెడ్రూ ఇండ్లు

- వచ్చేనెల 15లోగా ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలి
- త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు
- ఇందిరమ్మ ఇండ్ల సమస్యలు, ఫిర్యాదుల పరిష్కారానికి టోల్ ఫ్రీ నెంబర్
- ఎయిర్ పోర్ట్ భూసేకరణకు గ్రీన్ ఛానల్ ద్వారా నిధులు
- దసరా నాటికి అందుబాటులోకి భద్రకాళి ఆలయ మాడవీధులు
- వరంగల్ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ

### అసం పూర్తిగా ఉన్న ఒక్కో డబుల్ బెడ్ రూమ్ ఇల్లుకు రూ.5 లక్షలు

ఇంటి స్థలం లేని నిరుపేదలకు సొంతింటి కలను నిజం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూం ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకు కేటాయించడంతో పాటు, వాటి పూర్తికి ఆర్థిక సాయం అందించనుంది. రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ మేరకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా వచ్చే నెల ఆగస్టు 15లోగా ఈ కేటాయింపు ప్రక్రియను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇదే కాకుండా, వరంగల్ సమగ్రాభివృద్ధి, మామునూరు ఎయిర్‌పోర్ట్ భూ సేకరణ, భద్రకాళి ఆలయ పనుల పురోగతిపై కూడా మంత్రి సమీక్ష నిర్వహించారు.

– అక్షర దర్బార్, హైదరాబాద్

2

# బీసీ కోటాపై ఉత్కంఠ!




### ముంచుకొస్తున్న హైకోర్టు గడువు

- సంక్లిష్టంగా స్థానిక ఎన్నికల్లో 42% రిజర్వేషన్ల అమలు
- రెండు బిల్లులను ఆమోదించి కేంద్రానికి పంపిన రాష్ట్రప్రభుత్వం
- కదలిక లేకపోవడంతో 2018- పీఆర్ చట్ట సవరణకు సిద్ధమైన సర్కార్
- గవర్నర్ చెంతకు ఆర్డినెన్స్ ముసాయిదా
- న్యాయసలహా కోసం అటార్నీ జనరల్‌కు ఆర్డినెన్స్

4

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి బీసీ రిజర్వేషన్లపై ఉత్కంఠ కొనసాగుతోంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలు న్యాయపరమైన చిక్కుల్లో పడ్డాయి. ఈ అంశంపై హైకోర్టు ఇచ్చిన గడువు దగ్గర పడుతుండగా, ప్రభుత్వం పంపిన బిల్లులకు రాష్ట్రపతి నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో ప్రత్యామ్నాయంగా పంచాయతీరాజ్ చట్ట సవరణకు సిద్ధమైంది. అయితే, గవర్నర్ ఆమోదం, అటార్నీ జనరల్ న్యాయ సలహా ఈ ప్రక్రియకు కీలకంగా మారాయి. సుప్రీంకోర్టు మార్గదర్శకాలు, రిజర్వేషన్ల సీలింగ్ నేపథ్యంలో ఈ వ్యవహారం ఎలా కొలిక్కి వస్తుందోనని రాజకీయ వర్గాల్లో, బీసీ సామాజిక వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది.

– అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి

# అత్యంత విశ్వసనీయ నేతగా మోదీ

- భారత ప్రధానికే హైయ్యెస్ట్ రేటింగ్
- గ్లోబల్ లీడర్ సర్వే నిర్వహించిన మార్నింగ్ కన్సల్ట్
- నరేంద్రమోదీకి 75 శాతం మంది మద్దతు

2






# గులాబీ శ్రేణుల్లో ఉత్సాహం

### భూపాలపల్లి నియోజకవర్గంలో కేటీఆర్ పర్యటనకు సన్నాహాలు

4

- బీఆర్ఎస్ శ్రేణులకు దిశా నిర్దేశం చేయనున్న కేటీఆర్
- పరకాలలోనూ కుట్టు మిషన్ల పంపిణీ, జెండా ఆవిష్కరణకు ఏర్పాట్లు

# బస్సు, కారు ఢీ




## ముగ్గురికి గాయాలు

అక్షరదర్బార్, చిట్యాల: చిట్యాల మండలం కొత్తపేట గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆర్టీసీ బస్సు, కారు ఢీకొనడంతో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. జమ్మికుంట నుంచి భూపాలపల్లికి వెళ్తున్న ఆర్టీసీ బస్సు కొత్తపేట బస్టాండ్ వద్ద ప్రయాణికులను ఎక్కించుకుని కదులుతుండగా, గోపాల్పూర్ క్రాస్ నుంచి అతి వేగంగా వచ్చిన స్విఫ్ట్ కారు బస్సు కుడివైపున బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న ఒకరికి మోకాలికి, కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులకు గాయాలయ్యాయి. గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. బస్సు డ్రైవర్ గోలి జనార్ధన్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై చిట్యాల ఎస్ఐ జి. శ్రవణ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### కేజీబీవీని సందర్శించిన
# అదనపు కలెక్టర్

అక్షరదర్బార్, ఐనవోలు: హనుమకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ని జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి శనివారం సందర్శించారు. విద్యాలయంలోని స్టోర్ రూమ్ లో నిత్యావసరాలను పరిశీలించారు. డైనింగ్ హాలులో విద్యార్థినులకు వడ్డిస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో అదనపు కలెక్టర్ మాట్లాడారు. మెనూ ప్రకారం విద్యార్థినులకు ఆహార పదార్థాలను అందించాలని పేర్కొన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు.



ఈ సందర్భంగా ఐనవోలు తహసీల్దార్ విక్రమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



### ఇంటి స్థలం లేని పేదలకు
# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు

**అసం పూర్తిగా ఉన్న ఒక్కో డబుల్ బెడ్ రూమ్ ఇల్లుకు రూ.5 లక్షలు**

- వచ్చేనెల 15లోగా ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలి
- త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు
- ఇందిరమ్మ ఇండ్ల సమస్యలు, ఫిర్యాదుల పరిష్కారానికి టోల్ ఫ్రీ నెంబర్
- ఎయిర్ పోర్ట్ భూసేకరణకు గ్రీన్ ఛానల్ ద్వారా నిధులు
- దసరా నాటికి అందుబాటులోకి భద్రకాళి ఆలయ మాడవీధులు
- వరంగల్ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



అక్షరదర్బార్, హైదరాబాద్ : ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఇండ్ల స్థలాలు లేని అర్హత కలిగిన లబ్ధిదారులకు అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వచ్చే నెల 15లోగా కేటాయించాలని, ఇందుకు అర్హులైన లబ్ధిదారుల ఎంపికను వెంటనే చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న ఇండ్లను పూర్తిచేసుకోవడానికి ప్రభుత్వమే లబ్దిదారులకు రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని ప్రకటించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు దరఖాస్తు ఎప్పుడు చేసుకున్నారనేది ముఖ్యం కాదని, నిరుపేదలకు ఇండ్లు ఇవ్వడమే ప్రధానమన్నారు. ఇప్పుడు దరఖాస్తు చేసుకున్నా కూడా వాటిని పరిశీలించాలని కలెక్టర్లకు సూచించారు. శ్రావణ మాసం మొదలైన నేపథ్యంలో త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలు కూడా ఉంటాయని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఫిర్యాదులు, సందేహాలు, సమస్యల పరిష్కారానికి హైదరాబాద్‌లోని హౌసింగ్ కార్యాలయంలో త్వరలో ఒక టోల్ ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో శనివారం వరంగల్ నగర అభివృద్ధిపై పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి వరంగల్ విమానాశ్రయం, మెగా టెక్స్‌టైల్ పార్క్, భద్రకాళి దేవస్థానం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఔటర్‌రింగ్ రోడ్డు, రైల్వే తదితర అంశాలపై సమీక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనకు అనుగుణంగా చారిత్రాత్మక వరంగల్ నగరాన్ని తెలంగాణ రెండవ రాజధానిగా చేయాలన్న సంకల్పంతో పనిచేస్తున్నామని, వరంగల్ అభివృద్ధికి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన డీపీఆర్, టెండర్, పనులు ప్రారంభించడానికి, పూర్తి చేయడానికి ఒక లక్ష్యాన్ని నిర్ధేశించుకొని పనిచేయాలని సూచించారు. మామునూరు ఎయిర్ పోర్ట్ కల త్వరలో సాకారం కానుందని, ఎయిర్ పోర్ట్‌కు అవసరమైన భూ సేకరణ యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భూ సేకరణకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేవని, రెండు రోజుల క్రితం రూ.205 కోట్లను విడుదల చేయడం జరిగిందని, ఈ భూ సేకరణకు గ్రీన్ ఛానల్ ద్వారా నిధులు విడుదల చేస్తామన్నారు. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ కు సంబంధించి అక్కడ రాజీవ్ గాంధీ టౌన్ షిప్‌లో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద 1398 మంది లబ్దిదారులను గుర్తించి 863 ప్లాట్‌లు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కాలనీకి సంబంధించి సెప్టెంబర్ నెలాఖరు నాటికి మౌలికసదుపాయాల కల్పన పూర్తికావాలని ఆదేశించారు. రూ.4170 కోట్లతో 2057 జనాభాను దృష్టిలో పెట్టుకొని వరంగల్ నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని, పనులను వీలైనంత త్వరగా ప్రారంభించడానికి వీలుగా పనులను విభజించుకొని దశల వారీగా చేపట్టాలని సూచించారు. భద్రకాళి ఆలయ మాడవీధులతోపాటు కల్యాణ మండపం, పూజారి నివాసం భద్రకాళి చెరువు ప్రాంతంలో ఇంతవరకు 3.5 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని తరలించామని, రూ.2.06 కోట్ల మట్టిని విక్రయించామని అధికారులు తెలిపారు. ఆలయంలో యంత్రాల సాయంతో భోజన తయారీ కార్యక్రమాన్ని చేపడతామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటనకు అనుగుణంగా వరంగల్ జిల్లాలో క్రికెట్ స్టేడియానికి అవసరమైన భూమిని గుర్తించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీ బలరాంనాయక్, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణరావు, నాయిని రాజేందర్ రెడ్డి, శాసనమండలి సభ్యులు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బస్వరాజు సారయ్య, అంజిరెడ్డి, బండ ప్రకాష్, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, వివిధ శాఖలకు సంబంధించిన రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన కలెక్టర్లు, ఎస్పీలు, తదితరులు పాల్గొన్నారు

# అత్యంత విశ్వసనీయ నేతగా మోదీ

## భారత ప్రధానికే హైయ్యెస్ట్ రేటింగ్

- గ్లోబల్ లీడర్ సర్వే నిర్వహించిన మార్నింగ్ కన్సల్ట్
- నరేంద్రమోదీకి 75 శాతం మంది మద్దతు



అక్షరదర్బార్, హైదరాబాద్: ప్రధాని నరేంద్రమోదీ మరో ఘనత సాధించారు. ప్రపంచంలో అత్యంత విశ్వసనీయ నేతగా నిలిచారు. మార్నింగ్ కన్సల్ట్ సంస్థ నిర్వహించిన గ్లోబల్ లీడర్ సర్వేలో అత్యంత విశ్వసనీయత కలిగిన నేతగా మోదీ మొదటిస్థానంలో నిలిచారు. ఎన్నో యుద్ధాలు ఆపానంటూ గొప్పలు చెప్పుకునే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎనిమిదో స్థానానికి పరిమితమయ్యారు. మార్నింగ్ కన్సల్ట్ సంస్థ ఈ సర్వేను జులై 4 నుంచి 10 మధ్య నిర్వహించింది. అందులో ప్రధాని మోదీకి 75 శాతం మంది మద్దతు ప్రకటించారు. ఆ వివరాలను బీజేపీ నేత అమిత్ మాలవీయ ఎక్స్‌లో పోస్టు చేశారు. భారతీయులతోపాటు ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది విశ్వసించే నేతగా ప్రధాని మోదీ అగ్రస్థానంలో నిలిచారని ఆయన కొనియాడారు. భారత్ సురక్షితమైన నాయకుడి చేతుల్లో ఉందని మాలవీయ అన్నారు. 59శాతంతో దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే-మ్యుంగ్ రెండో స్థానంలో నిలవగా, 57 శాతంతో అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలి, 56 శాతంతో కెనడా ప్రధాని మార్క్ కార్నీ వరుసగా మూడు, నాలుగు స్థానాలు దక్కించుకున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 44 శాతంతో ఎనిమిదో స్థానానికి పరిమితమయ్యారు.

### వ్యవసాయ కూలీలకు
# ఆత్మీయ భరోసా ఇంకెన్నడు?

## బీకేఎంయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు



అక్షరదర్బార్, వరంగల్: రాష్ట్రంలో వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ప్రవేశపెట్టి సంవత్సరానికి రూ.12 వేలు ఇస్తామని ఎన్నికల ముందు చేసిన వాగ్దానాన్ని ఇంకెన్నడు అమలుపరుస్తారని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో ప్రశ్నించారు. ఈ పథకం అమలు కోసం నిరుపేదలైన వ్యవసాయ కూలీలు లక్షలాదిమంది వేయికళ్లతో ఎదురుచూస్తున్నారని, కానీ ప్రభుత్వం వీరి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం క్షమించరానిదన్నారు. ఎన్నికల ముందు పేదలకు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం వాగ్దానాలను విస్మరించడమంటే పేదలకు ద్రోహంచేయడమేనన్నారు. వ్యవసాయ కార్మికులు, ఉపాధి కూలీలు ఎస్సీ, ఎస్టీ, బీసీ బడుగు బలహీన వర్గాలకు చెందిన వారేనని, సమాజంలో ఆర్థికంగా అనేక ఇబ్బందులతో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారేనని, అలాంటి వారి విషయంలో తక్షణమే స్పందించి ఇందిరమ్మ ఆత్మీయ భరోస పథకాన్ని అమలు జరిపి ప్రతి వ్యవసాయ కార్మిక కుటుంబానికి రూ.12 వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మహిళలకు ఇస్తామన్న నెలకు రూ.2500లు ఇంకెన్నడు ఇస్తారన్నారు. వృద్ధాప్య, వితంతు, వికలాంగుల, చేనేత, గీత తదితరులు లక్షలాది మంది పెన్షన్ల కోసం దరఖాస్తులు పెట్టుకొని ఏళ్లు గడుస్తున్నా మంజూరి చేయకపోవడం దుర్మార్గమన్నారు. అర్హులైన వారికి వెంటనే పెన్షన్ మంజూరు చేయాలన్నారు. చేసిన వాగ్దానాలు అమలు జరపకపోతే ప్రజల విశ్వాసాన్ని కోల్పోవల్సివస్తుందని వెంకట్రాములు హెచ్చరించారు.

# స్థానిక పోరులో వికలాంగులకు అవకాశం కల్పించాలి

అక్షర దర్బార్, చిట్యాల : దేశ, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వికలాంగులకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 5 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, వికలాంగుల సంఘం నాయకులు కులమల్లయ డిమాండ్ చేశారు. శనివారం చిట్యాల మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ తప్పనిసరి అవకాశం ఉన్నకాడ రిజర్వేషన్లలో పోటీ చేయడానికి అవకాశం కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ఎన్నికల అధికారులను కోరారు. దేశ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వికలాంగులకు అన్ని రంగాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్యాయం చేస్తూన్నాయని అన్నారు. ఈ ప్రభుత్వాలు కొత్త పెన్షల్లు, సంక్షేమ పథకాలు, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు, భూమి కొనుగోలు పథకాలు వికలాంగులకు రావలసిన అనేక పథకాలలో అన్యాయం జరుగుతుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, అవస్తలను ప్రభుత్వాలు గుర్తించి 5శాతం రిజర్వేషన్లు కల్పించారని, త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ 5 శాతం రిజర్వేషన్లు సంబంధించిన కేంద్ర, రాష్ట్ర జిల్లా ఎన్నికల అధికారులు అమలు చేసి వికలాంగులందరికీ అవకాశం కల్పించాలని కోరారు.



# మృతుని కుటుంబానికి రాణా ప్రతాప్ రెడ్డి పరామర్శ

అక్షర దర్బార్, దుగ్గొండి : మండలంలోని మహ్మదాపురం గ్రామానికి చెందిన చొప్పరి బాబు మృతి చెందగా భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి దశదిన కర్మ కార్యక్రమానిక హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ దుగ్గొండి మండల పార్టీ అధ్యక్షులు నెదురు రాజేందర్, మహ్మదాపురం బూత్ అధ్యక్షులు ముద్రబోయిన రాంరాజ్, ఎద్దు కృష్ణంరాజు, సీనియర్ నాయకులు గోగుల రాజిరెడ్డి, బూర్ల రవి, శ్రీరామోజు గురుమూర్తి, వాసం శంకర్, కానుగుల సురేష్, రెడ్డి శివ, ఎలకంటి నాగరాజు చొప్పరి చిరంజీవి, చొప్పరి దేవరాజు, సాంబయ్య, రవి, యువమోర్చ నాయకులు ఎద్దు శ్రీధర్, తాడబోయిన వినయ్, కార్తీక్, ఎద్దు బన్ని, సన్ని, చిలువేరు రాకేష్, పెండ్లి విష్ణు, తదితరులు పాల్గొన్నారు.





# యూరియా నిల్వలపై పోలీసుల తనిఖీలు

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి : యూరియా ఎరువుల విక్రయాలపై శనివారం పోలీసులు వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి తనిఖీ చేశారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, మొగుళ్లపల్లి వద్ద యూరియా, ఇతర ఎరువుల విక్రయాలపై స్థానిక యస్ ఐ బి. అశోక్, మండల వ్యవసాయ అధికారి తనిఖీ చేశారు. యూరియా ఇతర ఎరువుల లభ్యత, నిల్వలకు సంబంధించిన వివరాలు, కొనుగోలు రశీదులు, అమ్మకపు బిల్లులు, స్టాక్ రిజిస్టర్లు, స్టాక్ బోర్డు, ధరల పట్టికలు మొదలగునవి పరిశీలించి ప్రతి రైతుకి వారి వ్యవసాయ భూమి విస్తీర్ణాన్ని బట్టి, రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం సిఫారసు మేరకే యూరియా, ఇతర ఎరువుల బస్తాలను రైతులకి పంపిణీ చేయాలని సూచించారు. నానో యూరియా నానో డిఏపి వాడకం, నానో యూరియా వాడడం వల్ల కలిగే లాభాలు, సాంప్రదాయ యూరియాకు ప్రత్యామ్నాయ మార్గాల గురించి రైతులకు తెలియజేశారు. అంతేకాకుండా మొగుళ్ళపల్లి మండల ఫెర్టిలైజర్స్ డీలర్లు చట్టాలకు లోబడి విక్రయాలు జరపాలని లేని ఎడల చట్టరీత్యా చర్యలు తీసుకొనబడుతాయని మొగుళ్లపల్లి ఎస్సై బీ అశోక్ తెలిపారు. శనివారం మొగుళ్లపల్లి సొసైటీ వద్ద వద్ద 444 బస్తాలు, మొట్లపల్లి వద్ద 444 బస్తాలు,



ఇస్సిపేట వద్ద 444 బస్తాలు, అగ్రోస్ రైతు సేవా కేంద్రం వద్ద 222 బస్తాలు పంపిణీ చేయడం జరిగిందని మండల వ్యవసాయ శాఖ అధికారి పీ సురేందర్ రెడ్డి తెలిపారు. రైతులు పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు తో సంబంధిత కేంద్రాలనుండి ఎరువులను విక్రయించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి, పీ. సురేందర్ రెడ్డి, ఎస్సై బీ. అశోక్ మొగుళ్లపల్లి సొసైటీ సీఈవో, అప్పం సాగర్, పీఏసీఎస్ పంపిణీ సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ బిల్లును వ్యతిరేకించడం మంచిది కాదు

■ చిట్యాల మండల మాజీ కోఆప్షన్ సభ్యులు

మహమ్మద్ రాజ్ మహమ్మద్

అక్షర దర్బార్, చిట్యాల : బీసీల హక్కుల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ముందుకు తీసుకెళ్తుంటే దానిని అడ్డుకోవడం భారతీయ జనతా పార్టీకి కరెక్ట్ కాదని మండల కో ఆప్షన్ మాజీ సభ్యులు మహమ్మద్ రాజ్ మహమ్మద్ అన్నారు. శనివారం చిట్యాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం బీసీలకు అన్ని రంగాలలో రాజకీయ ప్రాతినిధ్యం కొరకు కులగనణ చేపట్టి 42%బీసీ రిజర్వేషన్ బిల్లును తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రవేశపెట్టి అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి బిల్లును పంపించడం జరిగిందన్నారు. ఇందులో ముస్లిం బీసీలకు స్థానం కల్పించడం జరిగినది. ఈ బిల్లును రాష్ట్రంలో ఉన్న బీజేపీ నాయకులు అమలు కాకుండా అడ్డుపడుతున్నారనీ ఆయన ఆరోపించారు. సాక్షాత్తు ప్రధానమంత్రి మోడీ సొంత రాష్ట్రమైన గుజరాత్ రాష్ట్రంలో బీసీ ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించారన్నారు. అలాగే మధ్యప్రదేశ్ ఉత్తర ప్రదేశ్ తమిళనాడు ఇంకా దేశంలోని మరికొన్ని రాష్ట్రాలలో బీసీ ముస్లింలకు రిజర్వేషన్ రాజ్యాంగబద్ధంగా అక్కడి ప్రభుత్వాలు కల్పిస్తున్నాయన్నారు. వాస్తవంగా స్వాతంత్ర్యానికి పూర్వం 1852లో అంటర్ కమిషన్ బ్రిటిష్ కాలంలోనే ముస్లింలలో ఉన్న బీసీ లకు చట్టబద్ధత చేసింది ముఖ్యంగా ముస్లిం లో ఉన్న బీసీ ఏబీఈ గ్రూపులకు చెందిన కులాలైన ఫకీరు, మెహతారు, దూదేకుల, ఖురేషి, గారెడి, చాకలి, మంగలి, అత్తరు సాహెబు,లు పాములు పట్టేవారు 14 కులాలకు చెందిన బీసీ ముస్లింలు దాదాపుగా 37 లక్షల మంది తెలంగాణ రాష్ట్రంలో ఉన్న విషయము సమాజంలో ఉన్న హిందూ సోదరులకు తెలుసు కావున 42% బిసి బిల్లుకు అడ్డుపడకూడదని మన తెలంగాణ రాష్ట్రంలోని బీజేపీ నాయకులను ముస్లిం బీసీ ఏబీఈ గ్రూపులకు చెందిన కులస్తుల తరపున రాష్ట్ర బీజేపీ పెద్దలను కోరుచున్నాము అని మహమ్మద్ రాజ్ మహమ్మద్ విలేకరుల సమావేశంలో తెలియపరిచారు.



# కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలి

■ మాజీ ఎమ్మెల్యే

గండ్ర వెంకట రమణారెడ్డి

అక్షర దర్బార్, మొగుళ్ళపల్లి : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఈనెల27 తేదిన నిర్వహించ తలపెట్టిన మాజీ మంత్రి కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని మొగుళ్లపల్లి మండలం ఇసిపేట గ్రామంలో దివంగత మాజీ సర్పంచ్ కోడారి కొమురయ్య విగ్రవ ఆవిష్కరణ మాజీ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. అనంతరం బీఆర్ఎస్ కార్యకర్తలకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో.. చేపట్టవలసిన విధి విధానాల గూర్చి దిశ నిర్దేశం చేయనున్నారు. అనంతరం చిట్యాల మీదుగా కేటీఆర్ పర్యటన కొనసాగుతూ సాయంత్రం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో టీఆర్ఎస్ కుటుంబ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తరలిరావాలని తెలిపారు.



# బాలాజీ స్కూల్లో ఘనంగా కార్గిల్ దివస్

అక్షర దర్బార్, నర్సంపేట : మండలంలోని లక్నేపెల్లిలోని బాలాజీ టెక్నో స్కూల్లో ఎన్.సీసీ పదవ బెటాలియన్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ ను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 1999 న పాకిస్తాన్ చొరబాటుదారులు దొంగ చాటున నియంత్రణ రేఖను దాటి భారత భూభాగాన్ని ఆక్రమించారని అలాగే శ్రీనగర్, లేహ్ ను కలిపే కీలకమైన జాతీయ రహదారి 1 - ఏ ను విడదీయడం వారి దుష్ట లక్ష్యంగా చేసుకొని భారత సైన్యంపై దాడి జరిపారని గుర్తుచేశారు. అందుకు తగ్గట్టుగానే భారత సైన్యం కళ్ళలో జాతీయ జెండాను, గుండెల్లో దేశభక్తిని కలిగి శత్రుతూటాలకు ఎదురొడ్డి శత్రుమూకను తరిమికొట్టి కార్గిల్ యుద్ధంలో గెలిచిన రోజు గుర్తుగా కార్గిల్ విజయ్ దివస్ గా జరుపుకుంటారని తెలిపారు. దేశ రక్షణ కోసం కార్గిల్ యుద్ధంలో వీరోచితంగా పోరాడి వీర మరణం పొందిన జవాన్లకు జూలై 26న ప్రతి ఏటా దేశ రాజధాని న్యూఢిల్లీలోని ఇండియా గేట్ వద్ద జరిగే వేడుకల్లో దేశ ప్రధాని పాల్గొని అమర జవాన్లకు నివాళులు అర్పిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ సీసీ థర్డ్ ఆఫీసర్ ఎం.డీ రియాజుద్దీన్, ఉపాధ్యాయులు కే. రమేశ్, రామ్మూర్తి, విజయ్, గౌతమ్, కనకయ్య, రామ్ కిషోర్, ఓదేలు, కనకరాజు, అనిత, వ్యాయామ ఉపాధ్యాయులు భవాని చందు, పార్వతి, ఎన్.సీసీ క్యాడేట్లు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఘనపురం సీఐ గా కరుణాకర్ రావు..?

అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్ : ఘనపురం తొలి సీఐగా కరుణాకర్ రావును ఖరారు చేసినట్లు తెలిసింది. 2012 బ్యాచ్ కి చెందిన ఇన్స్పెక్టర్ కరుణాకర్ రావు గతంలో తాడువాయి ఎస్సైగా భూపాలపల్లిలో డీసీఆర్బిలో విధులు నిర్వహించినట్లు తెలిసింది. ప్రస్తుతం లూప్ లైన్లో ఉన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ రావుకు ఘనపురం సర్కిల్ కు ఇన్ స్పెక్టర్ గా తొలి పోస్టింగ్ కావటం గమనార్హం. త్వరలో ఆయన బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం.

## కార్యకర్తల

## సమావేశాన్ని విజయవంతం చేయాలి

అక్షర దర్బార్, చిట్యాల : భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రేపు జరిగే కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయడానికి చిట్యాల మండలం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని మండల పార్టీ అధ్యక్షులు అల్లం రవీందర్ కోరారు. శనివారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ బీ ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ అధ్యక్షులు మాజీ మంత్రి కేటీ రామారావు పాల్గొనే ఈ సమావేశంలో అన్ని గ్రామాల నుంచి అభిమానులు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చిట్యాల మండల కేంద్రం మీదుగా భూపాలపల్లి కి వస్తున్న సందర్భంగా కార్యకర్తలు అందరూ మండల కేంద్రానికి మధ్యాహ్నం 1:15 గంటలకు రావాలన్నారు.

## బస్సు కారు ఢీ : ముగ్గురికి గాయాలు

అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండలం కొత్తపేట గ్రామ శివారులో ఆర్టీసీ బస్సు కారు ఢీకొన్న సంఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. జమ్మికుంట నుండి భూపాలపల్లికి వెళ్తున్న ఆర్టీసీ బస్సు టీజీ 02 జెడ్ 0026 చిట్యాల మండలంలోని కొత్తపేట బస్టాండు వద్ద ఆగి నలుగురు ప్యాసింజర్లను ఎక్కించుకొని అప్పుడే కదులుతున్న సమయంలో గోపాల్పూర్ క్రాస్ నుండి ఒక షిఫ్ట్ కారు ఏపీ 36 ఏఎక్స్ 9797 అతి వేగంగా వచ్చి ప్రభుత్వ బస్సు కుడివైపున బలంగా ఢీకొనడంతో బస్సులో ఉన్న ఒక వ్యక్తి మోకాలికి గాయం అయిందని కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులకు కూడా గాయాలు అయినాయి. గాయాల పాలైన వారిని ఆసుపత్రికి తరలించారు. బస్ డ్రైవర్ గోలి జనార్ధన్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కాగా ఈ సంఘటనపై చిట్యాల ఎస్ఐ జీ శ్రవణ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## కుటుంబ కలహాలతో ఆత్మహత్య..

అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండలం అందుకు తండా గ్రామానికి చెందిన సంఘ దేవేందర్ (25) అనే వ్యక్తి కుటుంబ కలహాల మూలంగా గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నాలుగు నెలల క్రితం దేవేందర్ కు బూజు నూరు గ్రామానికి చెందిన కోమలతో వివాహం అయిందని, పెళ్లయిన మొదటి రెండు నెలలు బాగానే కలిసి ఉన్నారని తర్వాత నుండి కోమల వేరే కాపురం పెడదామని దేవేందర్ ను పలుమార్లు అంటూ ఉండేదని, దేవేందర్ అన్న అయిన సంఘ అజయ్ తన భార్యతో 24-07-2025 నాడు కలిసి వారి అత్తమామల ఊరైన సోమనపల్లికి వెళ్ళగా అదే రోజు మృతుడి అత్త లింగాల రాజమ్మ మృతుడి వదిన, దేవేందర్ తో గొడవ పడగా అదే రోజు ఉదయం గడ్డి మందు తాగగా చికిత్స కొరకు చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వచ్చి మెరుగైన చికిత్స నిమిత్తం వైద్యులు ఎంజీఎం కు రిఫర్ చేయగా మృతుడు దేవేందర్ కుటుంబ సభ్యులు సంతోష్ నర్సింగ్ హోమ్ పరకాలలో చేర్పించి చికిత్స చేస్తుండగా శనివారం ఉదయం 10:20 గంటలకు చనిపోయాడని తెలిపారు. మృతుడి అన్న సంఘ అజయ్ దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చిట్యాల ఎస్సై జి శ్రవణ్ కుమార్ తెలిపారు.

# టీడబ్ల్యూజేఏ ద్వితీయ మహాసభల కరపత్రం ఆవిష్కరణ



అక్షర దర్బార్, మహబూబాబాద్ : ఆగస్టు 8న మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా ద్వితీయ మహాసభ నిర్వహిస్తున్న సందర్భంగా శనివారం జిల్లా కేంద్రం లోని కలెక్టరేట్ లో డీపీఆర్ఓ రాజేంద్ర ప్రసాద్, జిల్లా వైద్యాధికారి రవి రాథోడ్, సివిల్ సప్లై డీఎం కృష్ణ వేణి మహాసభల కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిజం సమాజం పట్ల మరింత విశ్వాసం పెంచాలని అన్నారు. ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా ద్వితీయ మహాసభలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తేజవత్ రవి నాయక్, మహాసభ ఆహ్వాన సంఘం కన్వీనర్ బానోత్ లక్ష్మణ్ నాయక్, నాయకులు, గుగులోత్ శ్రీనివాస్ నాయక్, రాష్ట్ర నాయకులు బానోత్ నరసింహ నాయక్, జిల్లా నాయకులు మహేందర్ నాయక్, భూక్య మోహన్, తేజవత్ శ్రీనివాస్ నాయక్, బోడ శ్రీనివాస్ నాయక్, బోడ గణేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# అధికారులూ జర స్పందించండి...!

## - కాంగ్రెస్ నాయకులు మడికొండ బ్రదర్స్



అక్షర దర్బార్, పరకాల : అధికారులు స్పందించి పరకాల పట్టణంలో ని రహదారిపై ఉన్న గుంతలను పూడ్చి ప్రజల ప్రాణాలు కాపాడాలని కాంగ్రెస్ నాయకులు మడికొండ బ్రదర్స్ కోరారు. పరకాల పట్టణంలోని పాత ఏటీఎం సెంటర్, ఆర్టీసీ డిపో సమీపంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద నడిరోడ్డు మధ్యలో పెద్దగా గుంతలు ఏర్పడి వర్షపు నీళ్లు నిలిచి గుంతలు ఎంతలోతు ఉన్నది అర్థంకాక బస్సు, లారీ, కార్లు ద్విచక్ర వాహనదారులు గుంతల్లో పడి ప్రమాదాలకు గురి అయ్యే అవకాశం ఉందని ఆర్ అండ్ బీ, మున్సిపల్, పోలీస్ శాఖ అధికారులు స్పందించి, రోడ్డు మధ్యలో ఎర్పడిన గుంతలు పూడ్చి ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరారు.



## ఏఎంసీ చైర్మన్ కు సన్మానం..



అక్షర దర్బార్, కాటారం : కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన పంతకాని తిరుమలసమ్మయ్య మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండం వసంత రెడ్డి, జావేద్ ఖాన్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రైతాంగ సమస్యలకు పరిష్కారం అన్వేషించాలని సూచించారు.


## గద్దె నిర్మాణం అక్రమం అంటూ నోటీసులు

### - కాంగ్రెస్ నాయకుల ఒత్తిడితోనే కార్యదర్శి నోటీసులు

### - బీఆర్ఎస్ నాయకుల ఆరోపణ

అక్షర దర్బార్, పరకాల : అనుమతులు లేకుండా అక్రమంగా జెండా గద్దెను నిర్మించారంటూ నోటీసులు ఇచ్చిన ఘటన పరకాల మండలం లక్ష్మీపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. బీఆర్ఎస్ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం పరకాల నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటనలో భాగంగా లక్ష్మీపూర్ గ్రామంలో కేటీఆర్ చేతిల మీదుగా బీఆర్ఎస్ జండాను ఆవిష్కరించేందుకు స్థానిక బీఆర్ఎస్ శ్రేణులు సన్నాహాలు చేపట్టారు. అందులో భాగంగా బీఆర్ఎస్ జెండా గద్దెను నూతనంగా నిర్మించారు. కాగా జెండా గద్దెను అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మించారనే నేపంతో స్థానిక పంచాయతీ కార్యదర్శి బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పల్లెబోయిన రాజుకు నోటీసులు అందించారు. దీంతో స్థానిక బీఆర్ఎస్ శ్రేణులు నివ్వెర పోయారు. స్థానిక కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకుల ఒత్తిడితోనే కార్యదర్శి నోటీసులు జారీ చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు అభివృద్ధిపై దృష్టి పెడితే బాగుంటుందని ఇలాంటి డైవర్షన్ పాలిటిక్స్ చేయొద్దని బీఆర్ఎస్ శ్రేణులు పేర్కొన్నారు.





# బీసీ కోటాపై ఉత్కంఠ..!

- ముంచుకొస్తున్న హైకోర్టు గడువు
- సంక్లిష్టంగా స్థానిక ఎన్నికల్లో 42% రిజర్వేషన్ల అమలు
- రెండు బిల్లులను ఆమోదించి కేంద్రానికి పంపిన రాష్ట్ర ప్రభుత్వం
- కదలిక లేకపోవడంతో 2018- పీఆర్ చట్ట సవరణకు సిద్ధమైన సర్కార్
- గవర్నర్ చెంతకు ఆర్డినెన్సు ముసాయిదా
- న్యాయసలహా కోసం అటార్నీ జనరల్‌కు ఆర్డినెన్స్




అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం ముందడుగు వేస్తున్నప్పటికీ, ఆ ప్రక్రియ న్యాయ, రాజ్యాంగపరమైన ప్రతిబంధకాల్లో చిక్కుకున్నది. ప్రభుత్వం ఇప్పటికే అసెంబ్లీలో రెండు బిల్లులు ఆమోదించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదానికి పంపించింది. అక్కడి నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో రాష్ట్రప్రభుత్వం తిరిగి పంచాయతీరాజ్‌చట్టం- 2018ని సవరణ చేయాలని నిర్ణయంచింది. సీఎం రేవంత్ ఈ మేరకు క్యాబినెట్ సమావేశం నిర్వహించి, ముసాయిదా సిద్ధం చేసి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదానికి పంపించారు. అయితే 42 శాతం రిజర్వేషన్ల అమలు సులభం కాదు. సుప్రీం కోర్టు స్పష్టంగా పేర్కొన్న 50 శాతం రిజర్వేషన్ల సీలింగ్‌ను దాటడం, రాజ్యాంగం 9వ షెడ్యూల్‌లో చేర్పు లేకుండానే అమలు చేయాలన్న ప్రయత్నం సంక్లిష్టంగా మారుతోంది. మరోవైపు గవర్నర్ ఆ ఆర్డినెన్సును ఆమోదిస్తారా? లేక సుప్రీంకోర్టు మార్గదర్శకాలను చూపిస్తూ తిరస్కరిస్తారా? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. గవర్నర్ ఇప్పటికే న్యాయపరమైన సలహా కోసం ముసాయిదాను ఢిల్లీలోని అటార్నీ జనరల్ కు పంపించారు. అటార్నీ జనరల్ ఎలా స్పందిస్తారు? గవర్నర్‌కు ఎలాంటి న్యాయపరమైన సలహాలు ఇస్తారనే అంశంపై ఇప్పుడు సర్వత్రా ఉత్కంఠ నెలకొన్నది. 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ కామారెడ్డిలో నిర్వహించిన సభలో 'మా పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో నిర్వహించే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తాం' అని హామీ ఇచ్చారు. ఆ హామీనే కాంగ్రెస్ పార్టీ 'కామారెడ్డి డిక్లరేషన్' అని ప్రకటించుకున్నది. అనుకున్నట్టే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని అమలు చేయాలనే డిమాండ్ తెరపైకి రాగానే, హైకోర్టు మూడు నెలల్లో 'స్థానిక' ఎన్నికలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో ప్రభుత్వం లోకల్ ఎన్నికల్లో 42శాతం బీసీ రిజర్వేషన్లను ఎలా అమలు చేయాలనే మీమాంసలో పడింది. ముందుగా ఇచ్చిన హామీ ప్రకారం.. ప్రస్తుత బీసీ రిజర్వేషన్లకు మరొక 19 శాతం అదనంగా అమలు చేయాల్సి ఉంటుంది. దీనిలో భాగంగానే రాష్ట్రప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై డ్రాఫ్ట్ బిల్లును రూపొందించి ఉభయ సభల్లో ఆమోదింపజేసింది. తర్వాత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదానికి పంపించింది. కానీ, ఆ బిల్లుపై ఇప్పటి వరకు ఎలాంటి అతీగతి లేదు. మరోవైపు సెప్టెంబర్ 30 లోపు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 లోని 285 (ఏ) క్లాస్‌కి సవరణలు ప్రతిపాదిస్తూ ఆమోదం కోసం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు ముసాయిదాను పంపింది. గవర్నర్ ఆ ముసాయిదాను ఆమోదిస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఆర్డినెన్స్ తేవాలని నిర్ణయించింది. ఈ మేరకు ముసాయిదాను సిద్ధం చేసి, జూలై 11న జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ విషయంపై నిర్ణయం తీసుకున్నది. ఆ ఆర్డినెన్సును ఇదే నెల 15న గవర్నర్ ఆమోదానికి పంపించింది. అయితే, గవర్నర్ జిష్ణదేవ్ వర్మ ఆ ఫైల్‌ను సమగ్రంగా పరిశీలించి, తనంతట తానే నిర్ణయం తీసుకోకుండా ఢిల్లీలోని అటార్నీ జనరల్‌కు న్యాయసలహా కోసం పంపించారు.

### అటార్నీ జనరల్ న్యాయ సలహాపై ఆసక్తి..

కులగణన ఆధారంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే ప్రతిపాదనకు రాష్ట్రం పూర్తిగా అంకితమైంది. ఈ మేరకు ఇప్పటికే అసెంబ్లీలో రెండు బిల్లులను ఆమోదించి, అవి రాజ్యాంగ 9వ షెడ్యూల్‌లో చేర్చాలని కేంద్రాన్ని కోరింది. ఆ బిల్లులు ప్రస్తుతం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదం కోసం ఎదురుచూస్తున్నాయి. రాష్ట్రపతి నుంచి ఇప్పటికీ ఆమోదం రాకపోవడం, తిరస్కరణ కూడా కాకపోవడం ఉత్కంఠ రేపుతున్నది. ఇప్పటికే రెండు బిల్లులు పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో, ఆర్డినెన్సుకు గవర్నర్ ఆమోదమిస్తారా? లేదా? అనే సందేహం కొనసాగుతోంది. ప్రత్యేకించి అటార్నీ జనరల్ ఏ విధమైన న్యాయ సలహా ఇస్తారన్నదే ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తేనే, కాంగ్రెస్‌కు రాష్ట్రంలో మనుగడ ఉంటుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. కానీ, సుప్రీం కోర్టు గతంలో చెప్పినట్లు, ఒక రాష్ట్రంలో మొత్తం రిజర్వేషన్లు 50 శాతాన్ని మించకూడదన్న నిబంధనను గవర్నర్ పరిగణనలోకి తీసుకుంటారేమో అన్న అనుమానాలు ఉన్నాయి. అటార్నీ జనరల్ ప్రతికూల సలహా ఇస్తే, ఆ ఆధారంగా గవర్నర్ ఆర్డినెన్సును తిరస్కరిస్తే, బీజేపీపై విమర్శలు రావొచ్చని రాజకీయ వర్గాల్లో విశ్లేషణ సాగుతోంది. ముఖ్యంగా బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేకే బీజేపీ అడ్డుపడుతోందని కాంగ్రెస్ వర్గాలు ఆరోపించే అవకాశముంది. స్థానిక సంస్థల ఎన్నికల ప్రధాన అంశంగా ఇది మారే పరిస్థితి కనిపిస్తోంది.

### ఒక్కో పార్టీది ఒక్కోదారి..

అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ "కామారెడ్డి డిక్లరేషన్" ద్వారా బీసీలకు పెద్ద ఎత్తున హామీలను ఇచ్చింది. ఉపరితలంగా బీసీ కమిషన్ వేసి, కులగణన కూడా చేపట్టింది. కానీ మంత్రివర్గంలో కేవలం 3 బీసీలకే చోటు ఇచ్చిన విధానం, హామీలను నెరవేర్చడంలో విఫలమైంది. రాజకీయాల్లో రిజర్వేషన్ సంగతి అలా ఉంచితే, కనీసం ఆర్థిక సహాయం, రుణాల పంపిణీ, ఉద్యోగాల్లో ప్రాతినిధ్యం, కార్పొరేషన్లు, నాలెడ్జ్ సెంటర్లు వంటి హామీలు ఇప్పటికీ నీటిమూటలుగానే మిగిలిపోయాయి. అలాగే పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ బీసీలకు పెద్దగా చేసిన మేలు ఏమీ లేదనే విమర్శలు ఉన్నాయి. నామినేడటెడ్ పదవుల పంపిణీ, సంక్షేమ పథకాల అమలులో బీసీలకు పెద్దగా న్యాయం చేయలేదనే విమర్శలు ఉన్నాయి. బీఆర్ఎస్ పాలనలో 34 శాతం ఉన్న స్థానిక సంస్థల రిజర్వేషన్లను, 23 శాతానికి తగ్గించడంతో బీసీల్లో నాడు అసంతృప్తి ఏర్పడింది. అలాగే "బీసీ సీఎం" నినాదంతో ముందుకు వచ్చిన బీజేపీ, బీసీ నేతల్ని పార్టీలో పక్కనబెట్టి, అగ్రకుల నేతను రాష్ట్ర అధ్యక్షునిగా నియమించింది. బీసీలకు న్యాయం జరుగుతుందని చెప్పినా, కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న బీసీ రిజర్వేషన్ల బిల్లులను 9వ షెడ్యూల్‌లో చేర్చడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. మూడు ప్రధాన పార్టీలు బీసీ రిజర్వేషన్ల అమలుకు పూనుకుని, ఒక్కటిగా పనిచేస్తే తప్ప రాష్ట్రంలో 42శాతం బీసీ రిజర్వేషన్ల అమలు సాధ్యమయ్యే పరిస్థితి కనిపించడం లేదు.

# కేజీబీవీని సందర్శించిన అదనపు కలెక్టర్



అక్షరదర్బార్, ఐనవోలు : హనుమకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ని జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి శనివారం సందర్శించారు. విద్యాలయం లోని స్టోర్ రూమ్ లో నిత్యావసరాలను పరిశీలించారు. డైనింగ్ హాలులో విద్యార్థినులకు వడ్డిస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో అదనపు కలెక్టర్ మాట్లాడారు. మెనూ ప్రకారం విద్యార్థినులకు ఆహార పదార్థాలను అందించాలని పేర్కొన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఐనవోలు తహసీల్దార్ విక్రమ్ కుమార్ పాల్గొన్నారు.

# గులాబీ శ్రేణుల్లో ఉత్సాహం

అక్షరదర్బార్, వరంగల్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పర్యటనను పురస్కరించుకొని గులాబీ శ్రేణుల్లో ఉత్సాహం చోటుచేసుకుంది. ప్రధానంగా భూపాలపల్లి, పరకాల శాసనసభ నియోజకవర్గం బీఆర్ఎస్ కార్యకర్తల్లో జోష్ కనబడుతుంది. ఎందుకంటే ఆదివారం ఈ రెండు నియోజకవర్గాల్లో కేటీఆర్ పర్యటన జరగనుంది. కేటీఆర్ హైదరాబాద్ నుంచి ఉదయం 10 గంటలకు పరకాల పట్టణానికి చేరుకుంటారు. ఇక్కడ లలిత కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం పరకాల మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో బీఆర్ఎస్ జెండాను కేటీఆర్ ఆవిష్కరిస్తారని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రకటించారు. లక్ష్మీపురం నుంచి కేటీఆర్ భూపాలపల్లి నియోజకవర్గానికి వెళ్తారు. మొదట ఈ నియోజకవర్గంలోని మొగుళ్లపల్లి మండలం ఇస్సిపేట గ్రామంలో మాజీ సర్పంచి కొడారి కొమురయ్య విగ్రహాన్ని మాజీ మంత్రి కేటీఆర్ ఆవిష్కరిస్తారు. ఆ తర్వాత మొగుళ్లపల్లిలో మధ్యాహ్నం 12 గంటలకు జరిగే బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ పాల్గొంటారు. ఇక్కడ భోజనం ముగిసిన తర్వాత మొగుళ్లపల్లి, చిట్యాల మీదుగా భూపాలపల్లి జిల్లా కేంద్రానికి కేటీఆర్ చేరుకుంటారు. మోరంచపల్లి నుంచి భూపాలపల్లి వరకు జరిగే బీఆర్ఎస్ కార్యకర్తలు ర్యాలీలో కేటీఆర్ పాల్గొంటారు. మధ్యాహ్నం రెండు గంటలకు బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో కేటీఆర్ పాల్గొని స్థానిక సంస్థల ఎన్నికలపై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తారని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రకటించారు.